# స్కూల్ యూనిఫామ్‌లు విద్యార్థులకు సకాలంలో అందజేయాలి కలెక్టర్ ప్రియాంక



4లో




# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 5 | మే | 2024 | పేజీలు : 4




# రాజ్యాంగం మార్పుకు... బీజేపీ కుట్రలు

- ఉమ్మడి ఖమ్మం జిల్లా చైతన్యవంతమైన జిల్లా
- దేశంలోనే ఖమ్మం ఎంపీకి అత్యధిక మెజార్టీ ఇవ్వాలి
- నామాను బకరాను చేయడమే కెసిఆర్ లక్ష్యం
- సంకీర్ణ ప్రభుత్వంలో నామాను ఎలా మంత్రి చేస్తారు
- కేసీఆర్ చేరేది బిజెపిలోనే
- డిసెంబర్ 3న వచ్చిన ఫలితాలు సెమీఫైనల్
- మే 13న జరిగే ఎన్నికలు ఫైనల్
- కాంగ్రెస్ మెజారిటీకి బిఆర్ఎస్‌కు చెమటలు పట్టాలి
- తెలంగాణకు అన్యాయం చేసిన పార్టీ బీజేపీ
- సియం రేవంత్ రెడ్డి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్రలు పన్నుతుందని అందుకే 400 సీట్ల కోసం ప్రయత్నాలు చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆరోపించారు. శనివారం ఖమ్మం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి గెలుపు కోసం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా చైతన్యవంతమైన జిల్లా అని 2014, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీకి కేవలం ఒక్క ఎమ్మెల్యే సీటుకు మాత్రం పరిమితం చేశారని, ఈ దఫా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డికి దేశంలోనే అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ యంపి అభ్యర్థి నామా నాగేశ్వరరావు బకరాను చేయడంతో ఆయన చెవిలో పువ్వులు పెట్టడమే కేసిఆర్ లక్ష్యమని విమర్శించారు.



2లో

■ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి



# అక్రమ మట్టి త్రవ్వకాలు... కట్టడి చేసేదెవ్వరో..?

- టేకులపల్లి కేంద్రంగా యధేచ్ఛగా మట్టి అక్రమ త్రవ్వకాలు
- అక్రమ మట్టి దందా త్రవ్వుకున్నోడికి తవ్వుకున్నంత...!
- అనుమతులు లేకుండా మట్టి త్రవ్వకాలు...
- పట్టించుకోని అధికారులు

**టేకులపల్లి, మే 4, ప్రజాజ్యోతి:** సాధారణంగా ఎలాంటి పనులు చేసిన సంబంధిత శాఖల అనుమతులు తప్పనిసరి. ఒకవేళ అలా కాకుండా అనుమతులు లేకుండా అక్రమంగా పనులు చేస్తుంటే అధికారులకు ఫిర్యాదులు అందిన, సమాచారం తెలిసిన ఘటన స్థలానికి వెళ్లి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడం మనం చూస్తూ ఉంటాం. కానీ టేకులపల్లి మండల కేంద్రంగా అక్రమ మట్టి త్రవ్వకాలు కొనసాగిస్తూ అక్రమ వ్యాపారానికి నిలయంగా మారిందనే చెప్పొచ్చు. ఇంతలా అడ్డు అదుపు లేకుండా యదేచ్ఛగా త్రవ్వకాలు కనీసం పట్టించుకునే నాథుడే కరువయ్యారు. సమయపాలన లేకుండా ట్రాక్టర్లలో పగలు, రాత్రి అనే తేడా లేకుండా అక్రమ మట్టి దందాకు కొంతమంది అక్రమార్కులు భీజం వేసినట్లు సమాచారం. ఇంతలా అక్రమంగా మట్టి దందా నడుస్తున్నప్పటికీ అధికారులు మౌనంగా ఉండడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కానీ పరిస్థితి. వ్యవసాయ పొలాలు, చెరువులో మట్టి త్రవ్వకాలు ఇంత పెద్ద మొత్తంలో మట్టిని డంపింగ్ చేయడం,

# రాజ్యాంగం మార్పుకు బీజేపీ కుట్రలు





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మే 04, ప్రజాజ్యోతి**

సంకీర్ణ ప్రభుత్వంలో నామాను కేంద్ర మంత్రిని చేస్తానని కొత్తగూడెం రోడ్ షో లో కేసీఆర్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని, అసలు నామాను ఎలా మంత్రి చేస్తాడో చెప్పాలని సవాల్ చేశారు. ఇండియా కూటమిలో అసలు బిఆర్ఎస్ కు చోటే లేదని, బిఆర్ఎస్ ఇంటి మీద వాలిన కాకి కాంగ్రెస్ ఇంటిపై వాలితే కాంగ్రెస్ శ్రేణులు ఊరుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ఇక చివరకు కేసీఆర్ చేరేది బిజెపిలోనేనని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన డిసెంబర్ 3న కేవలం సెమీఫైనల్ మాత్రమేనని, మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలు ఫైనల్ అని, అక్కడ గెలిచి కప్పు సాధించి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి గిఫ్ట్ ఇవ్వాలని సూచించారు. ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి మెజారిటీకి బిఆర్ఎస్ కు చెమటలు పట్టాలని తెలిపారు. మే 15న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలు తెలంగాణ టీమ్ వర్సెస్ గుజరాత్ టీమ్ మధ్య జరుగుతున్నాయని, ఖచ్చితంగా తెలంగాణ టీమ్ ను గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన చట్టాన్ని తుంగలో తొక్కి తెలంగాణకు బిజెపి ప్రభుత్వం పూర్తిగా అన్యాయం చేసిందని గుర్తు చేశారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. సిరుల తల్లి సింగరేణిని కనుమరుగు చేసేందుకు ప్రయత్నాలు జరిగాయాని, రాష్ట్ర ప్రజలు అలోచించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం వల్ల మోదీకి నిద్ర పట్టడం లేదని విమర్శించారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్ర కేసీఆర్ రూ. లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టివేయడం జరిగిందని, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బందులు కలుగుతున్నప్పటికి గత పథకాలతో పాటు ప్రస్తుతం ప్రభుత్వ పథకాలను కొనసాగించడం జరుగుతుందని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కల్వకుంట్ల కుటుంబానికి ఏటియం ల మారిందని, రూ. వేల కోట్ల అవినీతి జరిగిందని, సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తప్పవని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 12 యంపి సిట్ల గెలుపు లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని, పార్టీ శ్రేణులు కష్టపడి పని చేసి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఖమ్మం యంపి అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి గెలుపు దాదాపు ఖాయమైందని అత్యధిక మెజారిటీ కోసం కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ, వ్యవసాయ శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుక చౌదరి, ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, మట్ట రాగమయి, మాలోత్ రాందాస్ నాయక్, జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు పోదెం వీరయ్య, ఖమ్మం డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, ఆయా మండలాల నేతలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనరిక్ మెడికల్ షాపును సందర్శించిన పిడమర్తి రవి



**పాల్వంచ, మే 04, ప్రజాజ్యోతి:**

కొత్తగూడెంలోని లేపాక్షి హెూటల్ రోడ్డు నందు ఉన్న శ్రీ సీతారామ జనరిక్ మందుల షాపును శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు అతి తక్కువ ధరలకు లభించే జనరిక్ మందుల షాపును కొత్తగూడెంలో ఏర్పాటు చేసినందుకు గద్దల రమేష్ ను అభినందించారు. జనరిక్ మందులపైన గ్రామాలలో, మండలాలలో విస్తృతంగా ప్రచారం చేసి జనరిక్ మందులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మోదుగు జోగారావు, గద్దల రమేష్, చంద్రశేఖర్, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి త్రవ్వకాలు...

# కట్టడి చేసేదేవ్వరో...?





(మొదటి పేజీ తరువాయి)

ఇన్నేళ్లుగా ఎన్నడూ చూడలేదని చుట్టుపక్కల ప్రజలు చెప్పడం విశేషం. మట్టిని వేలాది ట్రిప్పులు ట్రాక్టర్ లో తరలించడం గమనార్హం. అక్రమ మట్టి దందా మాఫియాదారులు ఇదే అదునుగా చేసుకుని రూ. లక్షలు వెనకేసుకుంటున్నట్లు మండలంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. బడా బాబులు పేర్లు చెప్పుకుంటూ అక్రమ మట్టి త్రవ్వకాలకు పాల్పడుతున్నారని విమర్శలు లేకపోలేదు. గుట్టు చప్పుడు కాకుండా జెసిబిల సాయంతో అక్రమ మట్టి దందా నడిపిస్తున్నారు. ఇవన్నీ అధికారులు తెలిసినా పట్టించుకోకపోవడం లో ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ, అసైన్డ్, ఫారెస్ట్ భూములలో నుంచి యదేచ్చగా గిరిజన నాయకుల పేర్లు చెప్పుకొని, అక్రమ మట్టి రవాణా దందాలకు పాల్పడి దీపం ఉన్నప్పుడే ఇళ్ళు చక్కబెట్టుకోవాలనే నానుడి మాటను నిజం చేస్తూ నాయకుల అండదండలు ఉన్నప్పుడే నాలుగు పైసలు దాచుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వీరి ధన దాహనికి కాలువ గట్లు, కొండలాంటి కాలువలు, గట్లు సైతం తరిగిపోతున్నాయనేది వాస్తవం. అంతేకాకుండా అనుభవం లేని ట్రాక్టర్ డ్రైవర్లతో రాత్రి, పగలు తేడా లేకుండా మట్టి నడిపిస్తున్నాయి. ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగే ఎవరు బాధ్యత వహిస్తారో తెలియని పరిస్థితి. మట్టి తరలించే వారికి ఎలాంటి అనుమతులు ఉన్నాయో లేవో రెవెన్యూ అధికారులు సైతం పరిశీలన చేయకపోవడం గమనార్హం. అక్రమ మట్టి త్రవ్వకాలపై సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకున్న దాఖాలాలు మాత్రం కనిపించడం లేదు. ముఖ్యంగా అమాయక రైతులను మచ్చిక చేసుకొని, ఒక ట్రిప్ కు రూ. 100 ఇస్తామని మాయమాటలు చెప్పి వారి వ్యవసాయ భూములను ఉంచి అక్రమంగా కొందరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి మట్టి తరలిస్తున్నట్లు సమాచారం. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ ఇలా అక్రమ మట్టి త్రవ్వకాలకు తెరలేపారు. ఈ అక్రమ మట్టి దందాను అని ఎవరు ప్రశ్నించిన వారితో గొడవ దిగడం, వారిపై ఏదో ఒక కేసు పెట్టించి వారిని ఇబ్బంది పెట్టడం పరిపాటిగా మారిందనే విమర్శలు ఉన్నాయి. దింతో తమకు ఎందుకు ఈ ఇబ్బందులు అని ప్రజలు మౌనంగా ఉంటున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి అక్రమ మట్టి దందాపై విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని టేకులపల్లి మండల ప్రజలు కోరుతున్నారు.

# రమేష్ పార్థివ దేహానికి నివాళులర్పించిన: తెల్లం వెంకట్రావు



**భద్రాచలం, మే 04, ప్రజా జ్యోతి**

భద్రాచలం అశోక్ నగర్ కొత్తకాలనీ లో మాచినేని భాను తండ్రి మాచినేని రమేష్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం ఇచ్చిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, ఎం డి నవాబ్, చింతాడి చిట్టిబాబు, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, గాడి విజయ్, పుల్లగిరి నాగేంద్ర , రాజేష్, సతీష్, ప్రవీణ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సువర్చల సహిత అభయ ఆంజనేయస్వామికి విరాళం అందజేత





**ఇల్లందు, మే 4, ప్రజాజ్యోతి:**

పట్టణంలోని 24 ఏరియాలో గల సువర్చల సహిత అభయాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి పౌర విమాన మంత్రిత్వ శాఖ నందు పనిచేసే సమితబ్ సర్కార్ శనివారం తనవంతు సహాయంగా రూ. ఒక లక్ష 11 వేల 111లను విరాళంగా అంద జేశారు.

గత నవంబర్ నెలలో కుటుం బ సభ్యులతో వచ్చి ఈ ఆలయాన్ని దర్శించుకుని వెళ్లారు. తదుపరి వారి మొక్కు సాకారం కావడంతో స్వామి వారిని దర్శించుకుని ఆలయ అభివృద్ధికి తన వంతు ఆర్థిక సాయం అందజే శారు. అనంతరం ఆలయ పూజారి శ్రీనివాస చార్యులు తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనం అందజేశారు.

ఈ కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు అంజిరెడ్డి, దాట్ల వెంకటేశ్వర్లు, కామ రాజు, ధనాల శ్రీనివాస్, సోప్పరి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను ఆదాని, అంబానీలకు దోచిపెడుతున్న మోడీ

- పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నాలుగు ముక్కలవుతుంది
- మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి





**భద్రాచలం, 04 మే, ప్రజా జ్యోతి**

మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుకుంటూ మాజీ గ్రంథాల చైర్మన్ బోగల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భద్రాచలం నియోజకవర్గం లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా భోగాల శ్రీనివాస్ రెడ్డి ప్రజలతో మాట్లాడు తూ. మోడీ ప్రభుత్వం దేశ సంపదనంతా ఆదాని, అంబానీలకు దోచిపెడుతు నదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు. ఇచ్చిన 6 గ్యారం టీల ను అమలు చేస్తున్నామని అన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత కెసిఆర్, కేటీ ఆర్ లు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చే కాంగ్రెస్ పార్టీ ఎంతోమంది కార్మికులకు ఉపాధి కల్పించిందని, కష్టాన్ని నమ్ముకుని జీవించే శ్రామికులకు న్యాయం చేసేందుకే శ్రామిక న్యాయాన్ని మేనిఫెస్టోలో పొందుపరిచి తగిన విధంగా న్యాయం చేయ డానికి ముందుకు వచ్చిందని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆ పార్టీ నాలుగు ముక్కలవుతుందని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ ప్రజల సొమ్మును దోచుకోవడంతో కూతురు కవిత జైలుకెళ్ళిందని, వారు కూడా జైలుకెళ్లక తప్పదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తూ ముందుకు పోతుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ లకు ఒక్క సీటు కూడా రాదని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము, కాంగ్రెస్ నాయకులు అన్నేం రామిరెడ్డి, షాబీర్ భాష, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల రాణి, రూపా దేవి, కట్ట కళ్యాణి, పద్మప్రియ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో 'మైసూర్ పులి' టిప్పు సుల్తాన్ పుస్తకావిష్కరణ

**పాల్వంచ, మే 04, ప్రజాజ్యోతి:**

నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్. జె. కె. అహ్మద్ ఆధ్వర్యంలో 'మైసూర్ పులి' టిప్పు సుల్తాన్ పుస్తకావిష్కరణ ఘనంగా నిర్వహించారు. శనివారం టిప్పు సుల్తాన్ 225వ వర్ధంతి సందర్భంగా ప్రముఖ చరిత్రకారుడు సయ్యద్ నశీర్ అహ్మద్ రచించిన 'టైగర్ ఆఫ్ మైసూర్ టిప్పు సుల్తాన్' పుస్తకాన్ని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంగా రావు మాట్లాడుతూ.. నేతాజీ యువజన సంఘం సేవలను అభినందించారు. మహనీయుల జీవిత చరిత్రలను పుస్తక ఆవిష్కరణల రూపంలో ప్రజలలో తీసుకొచ్చి వారి దైర్య సాహసాలు, సేవలను స్మరింపజేయడం గొప్ప విషయం అన్నారు. ఉత్తర భారతాన్ని హస్తగతం చేసుకున్న ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులు, దక్షణ భారతాన్ని ఆక్రమించుకోవటానికి కుట్రలు, కుయుక్తులు పన్నుతున్న సందర్భంగా సామ్రాజ్యవాద శక్తుల రాజ్యవిస్తరణ కాంక్షను బహిర్గతం చేస్తూ స్వదేశీయులను ఏకం కమ్మని పిలుపునిచ్చిన దార్శనికుడు 'మైసూరు పులి' టిప్పు సుల్తాన్ జీవిత చరిత్ర పుస్తకాన్ని నేడు ఆవిష్కరించు కోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ



యువజన సంఘం అధ్యక్షుడు ఎస్. జె. కె. అహ్మద్, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు యం. డి. మంజూర్, జనతా ఫౌండేషన్ జాయింట్ సెక్రెటరీ సయ్యద్ అక్బర్, జిల్లేపల్లి స్టాలిన్, భద్రం, సాంబయ్య, కొమ్రరాజు విజయ్, ఓలపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పని వేళలు మార్చాలని ధర్నా



**టేకులపల్లి, మే 4, ప్రజాజ్యోతి:**

అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో కార్మికుల పని పని వేళల్లో మార్పులు చేయాలని కోరుతూ శనివారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) ఆధ్వర్యంలో కోయగూడెం ఓసిలో పిఓ కార్యాలయం ఆవరణలో దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, సహాయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మును పెన్నడు లేని విధంగా కోల్ బెల్ట్ ఏరియాలో విపరీతమైన ఎండలు మండిపోతున్నాయన్నారు. ఓపెన్ కాస్ట్ గనులు, సిఎస్పి, సిహెచ్పి లలో పనిచేస్తున్న కార్మికులు ఎండవేడికి అస్వస్థతకు గురువుతున్నారని తెలిపారు. గతంలో ఏప్రిల్ నెల సమీపించగానే యాజమాన్యం ఎండలను దృష్టిలో ఉంచుకొని కార్మికులు అనారోగ్యానికి గురికాకుండా డ్యూటీ టైమింగ్స్ ను తగ్గించి మొదటి, రెండవ షిఫ్ట్ లో కార్మికులు అస్వస్థత, ప్రమాదానికి గురి కాకుండా పని వేళలు మారుస్తూ సర్కులర్ జారీ చేసి ఎండలు తగ్గుముఖం పట్టేదాకా అమలు చేయాలని కోరారు. యాజమాన్యం ఎండలను దృష్టిలో ఉంచుకొని పని వేళ్లలో మార్పు చేయాలని పేర్కొన్నారు. ఎవరికైనా ప్రాణాపాయం జరిగిన అనారోగ్యం పాలైన తర్వాత బాధపడాల్సి ఉంటుందన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ మేనేజర్ రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్క్ మైన్ ఇన్స్పెక్టర్ కాలే పుల్లయ్య, జివిఎస్ శ్రీనివాస్, షేక్ సర్వర్, సామల శ్రీనివాస్, సకినాల రాజేష్, రంజిత్, బాసపోయిన అశోక్, వెంగళ రవి, పెరుగు భాస్కర్, వెంకట నరసయ్య, నాగేశ్వరరావు బోటిక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మేనేజర్ కు వినతి పత్రం అందజేత: టీజీకెయస్



**మణుగూరు, మే 4, ప్రజాజ్యోతి:**

మండుతున్న ఎండల వల్ల మణుగూరు ఏరియా నిప్పుల కొలిమి లాగా మారిందని స్థానిక వృత్తి విద్య శిక్షణ కేంద్రంలో శిక్షణకు వచ్చె కార్మికులకు ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందేలా ప్రతి తరగతి గదికి ఏ. సి సౌకర్యం ఏర్పాటు చేయాలని దానితో పాటు కార్యాలయంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మణుగూరు టి బి జి కె యస్ ఇన్ చార్జి నాయకులు నాగేల్లి శనివారం యంవిటిసి మేనేజర్ నాగేశ్వర రావు కి వినతి పత్రాన్ని అందించడం జరిగింది.. టి బి జి కె యస్ గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్న సమయంలో కార్మిక శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని మణుగూరు ఏరియా యం. వి. టి సి కార్యాలయం కు ఐదు ఏ. సి లు మంజూరు చెపించడం జరిగిందని ప్రస్తుతం కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో రెండు ఏ. సి సౌకర్యాలు మాత్రమె అందుబాటులో నడుస్తున్నాయని మిగతా మూడు ఏ. సి లు ఇతర డిపార్ట్ మెంట్ లకు తరలించడం తో ఇక్కడ తరగుతలకు వచ్చే కార్మికులు ఎండ తీవ్రత తట్టుకోలేక అనేక అవస్థలు పడుతున్నారని అయన తెలిపారు. కార్యాలయంలో ఉన్న రిఫ్రిజిరేటర్ లు రిపేర్ కావడంతో చల్లటి తాగునీరు అందుబాటులో లేక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మరమ్మత్తులకు గురైన ఫ్రిజ్ ల స్థానంలో కొత్త ఫ్రిజ్ లు ఏర్పాటు చేసి వేడి తాపం నుంచి కార్మికులను కాపాడాలని అయన కోరారు. వాటితో పాటు అక్కడ కార్మికులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని వినతి పత్రం రూపంలో అయన అందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ , కీర్తి శ్రీనివాస్ నాయకులు మురళీ కృష్ణ, రాం చందర్, వేధ వ్యాస్, రమేష్, హనుమంత రావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# జనజాతర సభ విజయవంతం

## - జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి



**జూలూరుపాడు, మే 4, ప్రజాజ్యోతి**

కొత్తగూడెం లో జన జాతర సభ ను విజయవంతం చేసిన కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు పేరు, పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రకాశం స్టేడియం నందు జరిగిన జన జాతర భారీ బహి రంగ సభను విజయవంతం చేయడంలో తమ వంతు పాత్ర పోషించిన కొత్త గూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజే స్తున్నాను అని జూలూరుపాడు సొసైటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయ కులు లేళ్ల వెంకటరెడ్డి అన్నారు. మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల నాయకులు జన జాతర సభకు హాజరయి విజయవంతం చేశారని, సభ విజయవంతం చేయడంలో తమ వంతు పాత్ర పోషించిన రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులకు, మరియు మహిళా సోదరీమణులకు, యూత్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్కూల్ యూనిఫామ్ లు విద్యార్థులకు సకాలంలో అందజేయాలి : కలెక్టర్ ప్రియాంక







**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 4, ప్రజాజ్యోతి:**

ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం జిల్లా అధికారులతో పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులు పంపిణీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుట్టు పనిలో నైపుణ్యం కలిగిన స్వయం సహాయక బృందాలను గుర్తించి వారు విద్యార్థుల కొలతలు తీసుకొని ప్రభుత్వం నిర్దేశించిన ఆకృతుల్లో యూనిఫాం తయారు చేసి జూన్ మొదటి వారం లోగా పాఠశాలలకు అందించాలి అని తెలిపారు. విద్యార్థులను ఆకట్టుకునే రీతిలో నిర్దేశించిన ప్రకారం యూనిఫాం ఆకృతులను ఉండాలని తెలిపారు. ఒకటో తరగతి నుంచి మూడో తరగతి చదువుతున్న బాలికలకు ఫ్రాక్‌తో కూడిన డ్రెస్, 4, 5వ తరగతి బాలికలకు స్కర్ట్, 6వ తరగతి నుంచి 12వ తరగతి చదువుతున్న బాలికలకు పంజాబీ డ్రెస్ ఆకర్షణీయంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఒకటి నుంచి ఏడో తరగతి చదువుతున్న బాలురకు షర్ట్, నిక్కర్, 8 నుచి 12వ తరగతి బాలురకు షర్ట్, ప్యాంటుతో పాటు బూడిద రంగు చెక్స్ కలిగిన క్లాత్ నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘం ద్వారా యూనిఫాం క్లాత్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు .ఒక్కో జతకు కుట్టు కూలిగా రూ. 50 చొప్పున రెండు జతలకు రూ. 100 చెల్లించడానికి నిధులు కేటాయించామని తెలిపారు. ప్రతి మండలమునకు రెండు చొప్పున శాశ్వత కుట్టు మిషన్ కేంద్రాలను నెలకొల్పి 10 కుట్టు మిషన్లను పాటు చేసి నిరంతరం వాటిని నడిపించాలని మరియు ప్రతి పాఠశాలకు కుట్టు మిషన్ కేంద్రాలను సంధానం చేసి ఏకరూప చూస్తున్న కుట్టించి సరైన సమయంలో పాఠశాలకు అందించాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంపీడీవోలు మరియు ఏపీఎంలు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, డీఈఓ వెంకటేశ్వర చారి, డిపిఓ చంద్రమౌళి, మైనార్టీ సంక్షేమ శాఖఅధికారి సంజీవరావు, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ అనసూర్య, ఈడీ బీసీ కార్పొరేషన్ ఇందిరా, ఇంటర్మీడియట్ అధికారిసులోచన రాణి,మరియు తదితర అధికారులుపాల్గొన్నారు.

# బీజేపీ గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శిగా ప్రశాంత్ నాయక్




**పాల్వంచ, మే 04, ప్రజాజ్యోతి:**

బీజేపీ గిరిజన మోర్చ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా మా లోత్ ప్రశాంత్ నాయక్ నియమితులయ్యారు. కొత్తగూడెంలోని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ స్వగృహంలో శనివారం గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు బోడ సురేందర్ నాయక్ పాల్వంచ పట్టణానికి చెందిన మాలోత్ ప్రశాంత్ నాయక్ ను గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి గా నియమిస్తు నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి గా రెండొవ సారి నియమితులైన మాలోత్ ప్రశాంత్ నాయక్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్, గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు బోడ సురేందర్ నాయక్ లను శాలువా తో సన్మానించారు. అనంతరం ప్రశాంత్ నాయక్ మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి రెండొవ సారి గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శిగా తనకు పదవి బాధ్యతలు ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు, గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు, జిల్లా నాయకత్వానికి, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి బైరి నిర్మల దేవి, మహిళ మోర్చ పాల్వంచ పట్టణ అధ్యక్షురాలు నందిగం వెంకటరమణ, మిరియాల రాధ, సోడె వెంకటమ్మ, వరక మౌనిక, నరేందర్, అశోక్, విజయ్, కిట్టు, శ్రీను, ఖమూరుద్దీన్, ఖయూమ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభకు కొత్వాల నాయకత్వంలో భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు





**పాల్వంచ, మే 04, ప్రజాజ్యోతి:**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున తరలివెళ్లారు. పాల్వంచ పట్టణ, మండలాలకు చెందిన వేలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బహిరంగ సభకు వెళ్లి సభ విజయవంతం కావడంలో పాలు పంచుకున్నారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కొత్తగూడెం విచ్చేసిన ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డిని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ జడ్పిటిసి సభ్యులు బరపటి వాసుదేవరావు, మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, బాలినేని నాగేశ్వరరావు, అడ్వకేట్ శివారెడ్డి, కాపర్తి వెంకటాచారి, పెండ్యాల కృష్ణమూర్తి, సందు ప్రభాకర్, కందుకూరి రాము, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కమిటీ ఎన్నిక

**మణుగూరు రూరల్, మే 04, ప్రజాజ్యోతి:**

తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఐ ఎఫ్ టి యు అనుబంధం మణుగూరు బ్రాంచ్ కమిటీని 21 మందితో ఎన్నుకున్నారు. రావులపల్లి. వెంకటేశ్వర్లును అధ్యక్షులుగా, దుర్గయ్యను ఉపాధ్యక్షులు గా, పోడుతూరి. లక్ష్మీనారాయణ ను కార్యదర్శి గా, పి. నరసింహారావు ను సహాయ కార్యదర్శిగా, యాకయ్యను కోశాధికారి గా వీరితోపాటు మరో 16 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు బత్తుల. వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు ఎం. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

